# సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్

తెలంగాణ రాష్ట్ర కమిటి

# CENTRE OF INDIAN TRADE UNIONS

Telangana State Committee

అధ్యక్షులు : చుక్క రాములు　　　　　ప్రధాన కార్యదర్శి : ఎం. సాయిబాబు

ప్రచార/ప్రచురణార్థం　　　　　తేది : 12-02-2021

## విశాఖ ఉక్కు తెలుగు ప్రజల హక్కు,
## విశాఖ స్టీల్ పరిశ్రమ, మిధానిల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ
## ఫిబ్రవరి 17న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన ధర్నాలు
## – సిఐటియు పిలుపు

2021- 2022 కేంద్ర బడ్జెట్‌లో వ్యూహాత్మక అమ్మకాల్లో భాగంగా విశాఖ ఉక్కు పరిశ్రమలను ప్రైవేటికరించాలని మిధాని పరిశ్రమలో 26 నుండి 36 శాతం వాటాలను విక్రయించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

అనేక పోరాటాలు, ఆత్మ బలిదానాలు, త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వం అంగట్లో అమ్మకానికి పెట్టడాన్ని కార్మిక వర్గం ప్రతిఘటించాలి.విశాఖ ఉక్కు యావత్ తెలుగు ప్రజల హక్కు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖ స్టీల్ పరిరక్షణకు ఉద్యమం ఉధృతంగా సాగుతున్న నేపధ్యంలో ఆ పోరాటానికి సంఘీభావంగా, మిధాని సంస్థ వాటాల విక్రయాన్ని నిరసిస్తూ 2021 ఫిబ్రవరి 17న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాల్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నాలు జరపాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటి పిలుపునిస్తున్నది.

ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలపై గత ఏడేళ్ళుగా కార్మిక సమ్మెలు, ఉధ్యమాలు జరుగుతున్నా మోడీ సర్కార్ నిరంకుశంగా వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ రంగ సంస్థల పరి రక్షణ కోసం కార్మిక వర్గం తలపెట్టిన ఉద్యమానికి యావత్ ప్రజలు అండగా నిలవాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటి కోరుతున్నది.

(చుక్క రాములు)
రాష్ట్ర అధ్యక్షులు

(పాలడుగు భాస్కర్)
రాష్ట్ర కార్యదర్శి